**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/141/2018. తేది:7-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని గృహవిజ్ఞాన కళాశాల, డిపార్ట్మెంట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్మెంట్ అండ్ ఫ్యామిలీ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్‌లో సర్టిఫికెట్ కోర్సును నిర్వహిస్తున్నారు. ఈ నెల 10 నుంచి వచ్చే నెల 29 వరకు ప్రీప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సును సైఫాబాద్ లోని గృహవిజ్ఞాన కళాశాలలోని, ఫ్యామిలీ స్టడీస్ విభాగంలో శిక్షణ అందించనున్నారు. ఉదయం తొమ్మిదిన్నర నుంచి సాయంత్రం నాలుగు పదిహేను నిమిషాల వరకు ఈ శిక్షణ కార్యక్రమం జరుగుతుందని గృహవిజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డా॥విజయలక్ష్మి తెలిపారు. పదవ తరగతి పూర్తిచేసిన వారు ఈ కోర్సులో చేరడానికి అర్హులని తెలిపారు. కోర్సు ఫీజు, కోర్సులో చేరడానికి ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్‌కు సంబంధించి వివరాలు పొందవచ్చు. 040-23244058, ఎక్స్‌టెన్షన్: 223.

పౌరసంబంధాల అధికారి

**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/**139/2018**. **తేది:7**-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

వ్యవసాయ మరియు విత్తన సాంకేతిక డిప్లొమా కోర్సులలో ఉత్తీర్ణులై అగ్రిసెట్-2018 పరీక్షలో ర్యాంకు పొందిన అభ్యర్థులకు బి.యస్.సి (హానర్స్) అగ్రికల్చర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకై కౌన్సిలింగ్ ఈ నెల 10న రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్ కుమార్ తెలిపారు. కౌన్సిలింగ్‌కు హాజరు కావల్సిన అభ్యర్థుల జాబితాను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో పొందుపరిచామని పూర్తి వివరాలకు www.pjtsau.ac.in వెబ్‌సైట్ చూడవచ్చని రిజిస్ట్రార్ తెలియజేశారు.

పౌరసంబంధాల అధికారి

**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/140/2018. తేది:7-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, పీ.వీ నర్సింహ్మా రావు వెటర్నరీ విశ్వవిద్యాలయము మరియు కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయములకు సంబంధించిన వివిధ బై.పీ.సి స్ట్రీం కోర్సులకు చిల్డ్రన్ ఆఫ్ ఆర్మ్‌డ్ పర్సన్నెల్ కేటగిరి (క్యాప్) కౌన్సిలింగ్ ఈ నెల 11న రాజేంద్రనగర్‌లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా॥ఎస్.సుధీర్‌కుమార్ తెలిపారు. సైనిక్ వెల్ఫేర్ అధికారుల సమక్షంలో ఈ కౌన్సిలింగ్ నిర్వహించబడుతుందని వివరించారు. తెలంగాణ ఎం.సెట్-2018లో పొందిన ర్యాంకుల ననుసరించి మరియు రిజర్వేషన్‌లకు లోబడి ఈ పూర్తి ప్రక్రియ చేపట్టబడుతుందని రిజిస్ట్రార్ తెలిపారు. 'క్యాప్' కోటాలో నిర్దేశింపబడిన సీట్ల వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ www.pjtsau.ac.in చూడ గలరని ఆయన తెలిపారు.

పౌరసంబంధాల అధికారి